31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 06 మార్చి 2026 | పేజీలు : 8

### అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు

## అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో బంగారు పతకాలు



**చురకలు విలేఖరి,కరీంనగర్, మార్చి, 05 :** ఇంగ్లీష్ భాష వలన కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయని మరియు సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపును పొందగలుగుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోన అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులకు అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో బంగారు పతకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు కమ్యూనికేషన్స్ తప్పనిసరని మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ ద్వారా అనేక విజయాలను సొంతం చేసుకోగలుగుతామని వారు తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రతి విద్యార్థికి -2లో

### కోవర్టులతోనే తెలంగాణలో

## ప్రభుత్వం వస్తలేదు



- **నిజాయితీగా రాజకీయాలు చేయడం నేర్చుకోవాలి.**
- **కేంద్రీయ విద్యాలయానికి స్థలాన్ని కేటాయించాలి.**

**నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 5 :** కోవర్టులతోనే తెలంగాణలో ప్రభుత్వం వస్తలేదని, నిజాయితీగా రాజకీయాలు చేయడం నేర్చుకోవాలని, కేంద్రీయ విద్యాలయానికి స్థలాన్ని కేటాయించాలని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలమ నిలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 అక్టోబర్ 1న కేంద్రీయ విద్యాలయం మంజూరు అయిందని, ఇప్పటి వరకు స్థలాన్ని కేటాయించకపోవడం రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతకు నిదర్శమన్నారు. కోరుట్ల, నిజామాబాద్లో నవోదయ విద్యాలయానికి స్థలాన్ని కేటాయించారని, తాను స్థలాలను పరిశీలించానని, 2024 డిసెంబర్లో 5 నుండి 10 ఎకరాలు స్థలాన్ని కేటాయించాలని -2లో

## అబ్బా ..ఒక్కడి కోసం .!
## గణపతి వస్తే మావో ముక్తి భారత్.!!

**ఎన్ ఐ ఏ గుప్పిట్లో ముప్పాళ్ల పత్తా**

**మా తల్లిదండ్రులనొదిలి మీ చెంత చేరినాము ..!**

**మమ్ము సాదుకున్న మీరే, మమ్ము సంపుకున్న మీరే .!!**

**కట్టా నరేంద్ర చారి సీనియర్ జర్నలిస్ట్**

జీవిస్తాం జీవిస్తాం ,ప్రజల కోసమే జీవిస్తాం మరణిస్తాం మరణిస్తాం ప్రజల కోసమే మరణిస్తాం ఉఅంటూ ప్రజల పక్షాన తమ ప్రాణాలను తృణప్రాయం అర్పించిన గొప్ప త్యాగాల సిద్ధాంతం కలిగిన మావోయిస్టు పార్టీ క్రమంగా కళ్ళ ముందు కరిగిపోతుంది. మన కళ్ళ ముందే కూలిపోతుంది .ఒక్కరు ఒక్కరు గా తమ సిద్ధాంతాన్ని వదిలి ఆయుధాన్ని దించి బయటికి వస్తున్నారు .కేంద్ర కమిటీ రాష్ట్ర కమిటీ నాయకులు ..జిల్లా కమిటీ ఏరియా కమిటీ సభ్యులు అందరు కట్టకట్టుకుని ఆయుదాలతో సహా బయటికి వస్తున్నారు .ఇలా బయటికి వచ్చిన వారిలో పోలీటీ బ్యూరో సభ్యులు ఉన్నారు .ఇప్పుడు మిగిలిన గణపతి మోస్ట్ వాంటెడ్ అగ్రనేత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గాలిస్తున్నాయి .ఒక దశలో గణపతి ప్రభుత్వానికి టచ్లోకి వెళ్లారని ఆయన రేపో మాపో అధికారికంగా లొంగుబాటు కూడా జరిగిపోతుందని అంటున్నారు ఈ వార్త మధ్యభారతంలో సంచలనం సృష్టిస్తోంది . 12 రాష్ట్రాల్లో బలమైన శక్తిగా ఎదిగిన మావోయిస్టు పార్టీ క్రమంగా ఆరు రాష్ట్రాలకు పరిమితమై ఎప్పుడు బిజెపి ప్రభుత్వం తలపెట్టిన ఆపరేషన్ కగార్ అవుతుంది. బ్లాక్ ఫారెస్ట్ 2 దెబ్బతో దండకారణ్యం కమిటీ కుప్పకూలిపోయాయి -2లో



## లొంగుబాటులో...
# బడా మావో

### ఢిల్లీ పెద్దల సమక్షంలో లొంగుబాటుకు ప్లాన్
### ఉపందుకున్న ప్రచారం
### ఇంటి దారి పట్టిన అగ్రనేతలు

చతిస్గడ్ ఒరిస్సా జార్ఖండ్ మహారాష్ట్ర ఇలా అనేక రాష్ట్రాల్లోని కేంద్రం బ్లాక్ ఫారెస్ట్ లాంటి ఆపరేషన్లను తలపెట్టడంతో గడిచిన ఏడాదికాలంగా 1000 మంది ఎన్కౌంటర్లలో చనిపోగా ,వివిధ రాష్ట్రాల్లో తెలంగాణ నుండి 650 అన్ని రాష్ట్రాలను కలిపితే 4,000 మంది లొంగిపోయారు.ప్రస్తుతం తెలంగాణ పోలీసుల అదుపులో లొంగుబాటుకు 50 మంది మావోయిస్టులు సిద్ధంగా ఉన్నారు .నాలుగు రోజుల క్రితం ఒరిస్సా సెక్రటరీ సహా 16 మంది లొంగిపోయారు .ఇప్పుడు గణపతి సైతం వయోభారం మారిన విప్లవ పరిస్థితిల కారణంగా ఆయన లొంగుబాటు అంటు వార్తలు వస్తున్నాయి .ఢిల్లీ వేదికగా గణపతి చేరిందని ఆయన్ని ఢిల్లీ పెద్దల సమక్షంలో లొంగుబాటు చూపించి మావోయిస్టు రహిత భారత్గా ప్రకటించడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి .

నాటి జగిత్యాల జైత్ర యాత్ర, తపాలా పూర్ లో ముగ్గురు దొరల హత్య.!!

ఎమర్జెన్సీ సమయంలో జగిత్యాల లో తలపెట్టిన దొరల దౌర్జన్యానికి వ్యతిరేకంగా జైత్ర యాత్ర తో పీపుల్స్ వార్ పార్టీకి బీజం పడింది .అయ్యా బాంచన్ కాల్మొక్త అనే దొరల దౌర్జన్యాల కు అడ్డుకట్ట వేయడానికి వ్యతిరేకంగా సాగిన పోరాటంలో లక్షలాదిమందిని చైతన్యపరచిన చరిత్ర -2లో

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 5:** జగిత్యాల జైత్ర యాత్ర నుండి జీవం పోసుకున్న పీపుల్స్ వార్ పార్టీ తల పెట్టిన నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కాలేదు..పీడిత తాడిత ప్రజల కోసం సమసమాజ నిర్మాణానికి కృషి చేసిన మహనీయులు కొందరు నెలకొరిగిపోయారు. గొప్ప త్యాగాల పార్టీ పీపుల్స్ వార్ పార్టీ కి సుదీర్ఘ కాలం ప్రధాన కార్యదర్శిగా పని చేసిన బడి పంతులు అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి లొంగిపోతున్నారా.?తెలంగాణ రాష్ట్రన్ని,దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న గణపతి లొంగుబాటు వార్త..కొండపల్లి నుండి పార్టీ పగ్గాలు చేపట్టిన గణపతి 2004లో మావోయిస్టు పార్టీగా అవతరించి వివిధ రాష్ట్రాలకు విస్తరించిన ఆ పార్టీ ఇప్పుడు క్షీణ దశకు చేరుకున్నది.ఆ పార్టీ సుప్రీం నాయకుడిగా ఉన్న ముప్పల లక్ష్మణరావు అలియాస్ గణపతి రేపు మాపో ఢిల్లీ వేదికగా తన సరెండర్ ను ప్రకటించే అవకాశం ఉన్నది. ఇప్పటికే మావోయిస్టు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు మల్లోజుల వేణుగోపాల్ ,దేవిజి ,రాజిరెడ్డి ,చంద్రన్న, దామోదర్ ,నూనె నర్సింహా రెడ్డిలు లాంటి వారు లొంగి పోయారు.హిడ్మా మాంజా,సుధాకర్ ,గణేష్,చలపతి ,ఇంకా తదితరులు ఎన్కౌంటర్లలో చనిపోయారు .పార్టీకి మొన్నటివరకు కేంద్ర కమిటీ కార్యదర్శిగా ఉన్న నంబల్ల కేశవరావు ఎన్కౌంటర్ తో మావోయిస్టు పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన ఆపరేషన్ కగార్ తో చుట్టివేత దాడులతో మావోయిస్టు పార్టీ ప్రాబల్యం కలిగిన లొంగుబాటును ప్రకటించనున్న ప్రభుత్వం మావోయిస్టు పార్టీ రహిత భారత్ గా బిజెపి ప్రభుత్వం పెద్దలు ప్రకటించనున్నారు.మెజారిటీ మావోయిస్టు పార్టీ సభ్యులంతా లొంగిపోవడం లేదా ఎన్కౌంటర్ కావడం జరుగుతున్న సమయంలో గణపతి జాడ కోసం దేశములో వివిధ రాష్ట్రాల్లో జల్లెడ పడుతున్న కేంద్ర రాష్ట్ర బలగాలు ఎస్పై బి ,ఎన్ ఐ ఏ లాంటి ప్రత్యేక బృందాలు కమెండోల సహాయంతో గణపతి కోసం వేట సాగిస్తున్న సమయంలో ఆయన ఢిల్లీ లేదా నేపాల్ లో తలదాచుకుంటున్నట్లు పోలీసు వర్గాలు పసిగట్టాయి.గణపతిని ఒప్పించి లొంగుబాటుకు తీసుకురావడానికి తెలంగాణ నుండి ఓ ప్రత్యేక బృందం గణపతి ఆచూకీ కోసం ప్రయత్నాలు జరుపుతున్నాయి .ఇప్పటికే గణపతి జాడ పోలీసులకు



## అంగరంగ వైభవంగా పాత్రికేయుని కుమార్తె వివాహం



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 5 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు గడ్డం ధర్మారెడ్డి కుమార్తె శ్రీజ వివాహం ఆకర్షిత్ రెడ్డి తో స్థానిక ఎస్సార్ కన్వెన్షన్‌లో గురువారం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి పలువురు ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్యే వి సతీష్ కుమార్, టియుడబ్ల్యూజే ఐజేయు ప్రతినిధి నగునూరి శేఖర్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్ క్రషర్ రవీందర్రావు, జన్నజు భాస్కర్, అంబుజా గ్యాస్ ఏజెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ పివి మదన్మోహన్రావు, సాక్షి వరంగల్ జిల్లా బ్యూరో ఇంచార్జ్ గడ్డం రాజిరెడ్డి,కరాటే రమేష్,మేకల రాజిరెడ్డి,పలకల శ్రీనివాసరెడ్డి,ఎర్రం నారాయణరెడ్డి, సబ్బని శివాజీ,డాక్టర్ సురేందర్ రెడ్డి,ఆడెపు సూర్యం,పాత్రికేయులు కేసిరెడ్డి నరసింహారెడ్డి,కోరం సుధాకర్ రెడ్డి, నర్సిం శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

## విద్యార్థులకు ప్రాథమిక చదవు నైపుణ్యాలు తప్పనిసరిగా నేర్పించాలి

**-విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 5:** విద్యార్థులకు కనీస ప్రాథమిక చదవు నైపుణ్యాలను నేర్పించి హాస్టల్ లో సరైన వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. గురువారం మెట్ పల్లి పట్టణంలోని లోని ప్రభుత్వ పాఠశాలను మరియు బీసీ వెల్ఫేర్ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా సందర్శించి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చదువుతున్న తీరును స్వయంగా పరీక్షించి 9వ తరగతి చదువుతున్న ఒక విద్యార్థి సరిగా చదవలేకపోవడం గమనించి ప్రధానోపాధ్యాయురాలిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు కనీస ప్రాథమిక చదవు నైపుణ్యాలు కూడా రాకపోవడం ఆందోళనకరమని పేర్కొంటూ ప్రధానోపాధ్యాయురాలిని ప్రశ్నించారు. విద్యార్థికి సరైన విధంగా చదవడం నేర్పించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని 30 రోజులలోగా ప్రతి విద్యార్థికి కనీసం చదవడం రావాలని లేకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సత్యప్రసాద్ హెచ్చరించారు. మరోసారి పాఠశాల సదర్శించే లోపు పరిస్థితి మెరుగుపడకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందాని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో పనిచేసి బోధనలో నాణ్యతను పెంచాలని,ప్రతి విద్యార్థి చదువులో ముందుకు రావడానికి ప్రత్యేక దృష్టి సరించాలని సూచించారు. ఇందులో ఎస్సీ వెల్ఫేర్ రాజ్ కుమార్, విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## అబ్బా ..ఒక్కడి కోసం .! గణపతి వస్తే మావో ముక్తి భారత్.!!

**మొదటి పేజీ తరువాయి....**కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు ముక్తిభారత్ ప్రకటించడానికి సిద్ధమవుతుండగా ఇక మిగిలిన వారికోసం జార్ఖండ్,ఛత్తీస్ ఘడ్,బీహార్ తదితర రాష్ట్రాల్లో వేట తీవ్రతను చేసింది. అందులో ముఖ్యమైన నాయకులు జగిత్యాల గణపతి పైనే గురి పెట్టింది. అబ్బా ఒక్కరికోసం చేస్తున్న పని ముగింపు దశలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది.!!

# లొంగుబాటులో.. బడామావో

**మొదటి పేజీ తరువాయి...** పీపుల్స్ వార్ పార్టీకి ఉన్నది .జగిత్యాల తో మొదలైన పీపుల్స్ వార్ పోరాటం చాలామంది గ్రామాల్లో వెట్టి చేయించుకునే దొరలను మట్టుపెట్టి ,కొందరిని పట్టణాలకు తరిమికొట్టిన చరిత్రతో పేద ప్రజల గుండెల్లో పీపుల్స్ వార్ పదిలంగా స్థానం ఏర్పాటు చేసుకున్నది. 1982 లో ఏర్పాటైన పీపుల్స్ వార్ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా తొలి కార్యదర్శిగా గణపతి పని చేశారు .సత్యం సార్ అనే మారుపేరుతో పనిచేసిన గణపతి అనేక దాడులకు ,కరువు దాడులకు నాయకత్వం వహించారు .తన అత్తగారి ఇల్లు రాగినేడు దొరలకు వ్యతిరేకంగా పోరాటం జరిపి దొరల ఇళ్లపై కరువు దాడి చేయించడంలో గణపతి ముందున్నారు .అలాగే గ్రామాల్లో దౌర్జన్యం చేసి పెత్తనం చెలాయించే వెలమ దొరలను సైతం హతమార్చడంలో గణపతి వెనుకంజ వేసేవారు కాదు..కరీంనగర్ నుండి మొదలైన ఉద్యమం ముందుగా తపాలాపూర్ లో ముగ్గురిని హతమార్చిన సంఘటనతో ఉమ్మడి రాష్ట్రంలో పీపుల్స్ వార్ పార్టీ సంచలనం రేపింది .తపాలాపూర్ హత్యల తర్వాత మెజారిటీ దొరలు హైదరాబాద్ వరంగల్ లాంటి పట్టణాలకు వలస వెళ్లిపోయారు .రైతుకూలీ సంఘాలను ఏర్పాటు చేసి కూలీల్లో చైతన్యం నింపి పరంబోకు ,బంచరాయి ఇలాంటి భూములను పేదలకు పంచిన చరిత్ర పీపుల్స్ వార్ పార్టీది పార్టీ ఇచ్చిన పిలుపుతో వందల పదిమంది యువకులు సాయుధ దళాల్లో చేరారు .కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా సత్యం సార్ పేరుతో కొనసాగిన గణపతి ఆ సమయంలో మల్లోజుల కోటేశ్వరరావు రాంజీ పేరుతో మావోయిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు పీపుల్స్ వార్ పార్టీ ఉద్యమంలో జగిత్యాల జైత్రయాత్ర ప్రధాన ముద్ర కాగా ఆ దారిలో ప్రయాణించి దండకారణ్యానికి చేరుకున్న పార్టీ వివిధ రాష్ట్రాలకు విస్తరించింది. పీపుల్ సార్ పార్టీలో కొండపల్లి ని ఏకాకిని చేసిన అనంతరం కేంద్ర గణపతి కార్యదర్శిగా ఎన్నికయ్యారు ..బీహార్ మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ పీపుల్సార్ లో విలీనం తర్వాత 2004లో మావోయిస్టు పార్టీగా అవతరించింది..ఆ పార్టీకి కూడా కార్యదర్శిగా కొనసాగారు. 28 ఏళ్ల కాలం పాటు గణపతి కీలకంగా మారారు. 2013 లో మావోయిస్టు పార్టీకి కొత్త కార్యదర్శిగా నంబాల కేశవరావు ఎంపికైన తర్వాత గణపతి అంతర్జాతీయ విప్లవకారుల సమైక్య వేదిక కన్వీనర్ గా ఎన్నికయ్యారు చీలి ,పేరు ,టర్కీ ,ఇంకా ఆలాంటి దేశాలకు మరికొన్ని దేశాల్లో ఉన్న మావోయిస్టు పార్టీ అనుబంధ విప్లవ సంస్థలకు కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న ఆయన వయసు ఇప్పుడు 76 ఏళ్లు కావడంతో ఇటు వయోభారం దేశంలో పెరిగిన ముప్పేట దాడి కారణంగా ఆయన లొంగి పోతున్నారన్న వార్తలకు బలం పెరుగుతుంది. ఒకటి రెండు రోజుల్లో దీనిపై మరింత వివరణ లభించే అవకాశం ఉన్నది.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో బంగారు పతకాలు

మొదటి పేజీ తరువాయి... అనివార్యమని మరియు వీటి ద్వారా వివిధ స్థాయిలలో గుర్తింపు పొందడమే కాకుండా పటిష్టమైనటువంటి అవకాశాలను సొంతం చేసుకొని ఉన్నతమైన జీవితాన్ని గడపగలుగుతారని వారు అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీష్ భాష పట్ల పట్టు సాధించాలని మరియు కఠోర సాధన ద్వారా ధారళంగా మాట్లాడగలుగుతారని వారు అభిప్రాయపడ్డారు. విద్యార్థులు అందరూ ఇంగ్లీష్ భాషలో పట్టు సాధించాలని మరియు వాటిలోని విషయాల పట్ల సమగ్ర అవగాహనను పెంపొందించుకొని ముందంజలో నిలవాలని వారు చెప్పారు. ఇటీవల కాలంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయినా సిల్వర్ జోన్ ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి అంతర్జాతీయ ఇంగ్లీషు ఒలంపియాడ్ లో పాఠశాలకు చెందినటువంటి 4వ తరగతిఏ.శ్రియాన్ రెడ్డి - రజత పతకం, వి.వేదవిహార్ - బంగారు పతకం ఉ జి.విశాల్ -- కాంస్య పతకం 6వ తరగతి కే.సుకృత - బంగారు పతకం 7వ తరగతి ఏం.లిఖిత్ - రజత పతకం, బి.తన్మయి - బంగారు పతకం పి .సుశ్రిత్ - కాంస్య పతకం 8వ తరగతి ఏం.విగ్నేష్ చంద్ర - బంగారు పతకం, ఎల్.అక్షయ - రజత పతకం,9వ తరగతిఏ.యాష్ చంద్ర - కాంస్య పతకం, సిహెచ్ శ్రీహిత - రజత పతకం టి.అమిత విక్రమ్ - బంగారు పతకం వివిధ పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపి పుష్పగుచ్చాలను అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## కోవర్టులతోనే తెలంగాణలో ప్రభుత్వం వస్తలేదు

**మొదటి పేజీ తరువాయి....**కోరితే ఇప్పటికి స్పందించలేదన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తమకు రాజకీయాలు నేర్పవద్దని, కేంద్రీయ విద్యాలయానికి 10 ఎకరాల స్థలం కేటాయించడానికి ఏం ఇబ్బందో సమాధానం చెప్పాలని, స్థానిక ఎమ్మెల్యే కేంద్రీయ విద్యాలయ ఏర్పాటు ఇష్టం లేదని విమర్శించారు. రాజకీయం వ్యాపారం అయిందని, కొందరికి ఊసిగొల్పి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.శ్రావణి నివాసంపై దాడికి పాల్పడ్డారని, కోవర్టు రాజకీయాలు నడవవన్నారు. చలల్లో కేంద్రీయ విద్యాలయానికి 8 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని, వారం రోజుల్లోగా ఈ విషయంలో స్పందించాలన్నారు. నవోదయ, కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుతో డిమాండ్ మరింత పెరుగుతుందని, నిజాయితీగా రాజకీయాలు చేయడం నేర్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి, జిల్లా బిజెపి అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, కౌన్సిలర్లు వేముల శ్రీనివాస్,నిమ్మల నాగరాజు, సిరిపురం శ్రీలత శ్రీనివాస్, డా. అనూప్ రావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### “ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక”

## విజయవంతం చేయాలి

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 5 :** ఈనెల 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు జిల్లాలో చేపట్టనున్న “ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన “ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక” కార్యక్రమ నిర్వహణకు జిల్లాలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై గురువారం కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు దశల్లో 99 రోజుల పాటు “ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక” కార్యక్రమ నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సంసిద్ధం కావాలన్నారు. శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామసభలు నిర్వహించాలని తెలిపారు. ఏప్రిల్ 16న మండల స్థాయి, మే 2న నియోజకవర్గ స్థాయి, మే 22న జిల్లాస్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ సభల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేకూరుస్తున్న లబ్ధి, వివిధ పథకాల గురించి వివరించాలని తెలిపారు. శాఖల వారీగా 10 వారాలపాటు అమలు చేసే ప్రత్యేక కార్యాచరణను పరిశీలించి పలు సూచనలు చేశారు. శాఖల వారీగా 10 రకాల అంశాలతో 99 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి ప్రణాళిక శాఖ నోడల్ గా వ్యవహరిస్తుందని తెలిపారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైల్ క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్-అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత- మత్తు పదార్థాల నిర్మూలన, రైతు సంక్షేమం- వ్యవసాయం, విద్య, యువత- క్రీడలు, మహిళలు పర్యావరణం అంశాల్లో నిర్వహించిన కార్యక్రమాలపై యాక్షన్ ప్లాన్ ను పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ముఖ్య ప్రణాళిక అధికారి రామ్ దత్తారెడ్డి, జడ్పీ సీఈవో శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయ వార్షిక ఉత్సవం

**-వేదమంత్రోత్సరణ మధ్య సాగిన యజ్ఞం**
**-అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు**
**-అష్టదిక్పాలకులకు బలిహరణ మహోత్సవం యజ్ఞం**
**-పూర్ణాహుతి,భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం**





**చురకలు విలేకరి జగిత్యాల మార్చి (05) :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయ 30వ వార్షిక ఉత్సవాలు కనుల పండగ జరిగాయి.గురువారం ఆలయ వ్యవ స్థాపకులు,కోరుట్ల మాజీ ఎమ్మెల్యే,బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విధ్యసాగర్ రావు-సరోజమ్మ దంపతుల అధ్వర్యంలో 1996 సవత్సరంలో కల్వకుంట్ల పాపారావు-సత్తమ్మల జ్ఞాపకార్థం నిర్మించిన దేవాలయం అయ్యప్పస్వామి ఆలయం ఈ ఆలయం నిర్మించి 30సంవత్సరాలు కావడంతో ప్రతి సంవత్సరం హోలీ సమయంలో ఉత్సవాలు నిర్వహిస్తారు.ఆలయంలో యజ్ఞ అర్చకులు నారబట్ల హరిప్రసాద్ శర్మల కరకములచే అలయంలో ముల విరాట్‌లకు పంచామృత అబిషేకాలు నిర్వహించి,108 పాదులతో అలయం లో ఉత్సవ ముర్తులు గణపతి, సుబ్రహ్మణ్యం,అయ్యప్పస్వామి, పంచముఖ అంజనేయస్వామి వారి విగ్రహలకు అభిషేకం నిర్వహించారు .అనతరం యజ్ఞం కార్యక్రమం నిర్వహించి,అష్టదిక్కుల్లో బలిహరణ కార్యక్రమం బజాబజంత్రిలతో నిర్వహించారు.సుగంద ద్రవయ్యలతో అలయ గోపురంకు అభిషేకం చేసి, యజ్ఞ పుర్ణహ్రుతి చేశారు.అనతరం స్వామి వారికీ ప్రత్యేక హరతులు ఇచ్చి ,భక్తులకు తిర్థప్రసాదలు అందచేశారు. ఉదయం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టరు కల్వకుంట్ల సంజయ్ అలయం లో ప్రత్యేక పుజలను నిర్వహించారు. అలయం లో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షుడు గంగుల వివేక్, అలయకమిటీ అధ్యక్షుడు దోమ్మటి ప్రవిణ్,ఉపధ్యక్షుడు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి,గురుస్వాములు మంత్రి అంజయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ కున గోవర్ధన్,అవుట్ల లక్మణ్,శరత్ రావు,చింత లవకుమర్,చిలమంతుల శివ కుమార్ ,అరె రమేష్,బండారి వెంకటరమణ,కోట కిరణ్,అర్చకులు అశోక్ శర్మ,శుక్ల సాగర్ శర్మ, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'లైన్‌మెన్ దినోత్సవం'

**-విధి నిర్వహణలో భద్రత ముఖ్యం**
**-ఇబ్రహింపట్నం విద్యుత్ శాఖ ఇంజనీర్ సతీష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (05) :**
విధి నిర్వహణలో భద్రత ముఖ్యమని జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం విధ్యుత్ శాఖ ఇంజనీర్ సతిష్ అన్నారు.ఈసందర్భంగా గురువారం లైన్ మెన్ దినోత్సవం సందర్భంగా మండలంలోని వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తూ,ప్రతి ఇంటా వెలుగులు నింపుతున్న లైన్‌మెన్ల సేవలను గుర్తించి వారిని శాలువలతో ఘనంగా సన్మా నించి ప్రశంస పత్రలను అందచేశారు. అనతరం ఎఇ మాట్లాడుతూఎండనక, వాననక, రాత్రింబవళ్లు ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించే లైన్‌మెన్ల కృషి అమోఘమని కొనియాడారు. 'సేవ, సురక్ష, స్వాభిమాన్' అనే థీమ్‌తో నిర్వహిస్తు విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ వోల్టేజ్ టెస్టర్,ఎర్త్ రాడ్ వంటి భద్రతా పరికరాలను తప్పనిసరిగా వాడాలని,ప్రమాద రహితంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ ఐ నర్సయ్య, ఎల్ ఐ కుక్కట్ల గంగధర్,నల్లల ఫ్రాంక్లిన్,లైన్ మెన్‌లు గట్ల శ్రీధర్, కోలిపాక రాజు,తంగళ్ళ పెళ్ళి శ్యామ్ ,ఎఎల్‌ఎంలు చంద్రశేఖర్,ఎస్కిల మహేష్,చింతకింది రవి,పిట్టల శ్రీధర్, అన్ మ్యాన్ గాందరి శ్రీకాంత్, నునే శ్రీధర్,రాము,సిబ్బంది సాగర్, మదు,రాంబాబు,సంజివ్ రవి, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా నిర్వహించాలి

**-రాయికల్ మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు**




**చురకలు విలేకరి, రాయికల్,మార్చి 5 :** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6వ తేదీ నుంచి ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాయికల్ మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు అన్నారు అన్నారు.గురువారం రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పాలకవర్గం, అధికారులతో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు ఐదు దశల్లో ఈ ప్రణాళికను రూపొందించనున్నట్లు తెలిపారు.99 రోజుల యాక్షన్ ప్లాన్ ను రూపొందించుకొని కార్యక్రమంను పకడ్బందీగా అమలు చేయనున్నట్లు సూచించారు.ప్రజాప్రతినిధులు,స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యార్థులు,సంఘాల భాగస్వామ్యంతో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం,చెత్త,నిర్మాణ వ్యర్థాలు తొలగించడం, రహదారి పక్కల అడవి మొక్కలు తొలగించడం, డ్రైన్లలో మట్టి తొలగించడం,ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాల వినియోగంపై అవగాహన అన్ని మున్సిపాలిటీలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం,వర్షాకాలం మొక్కల నాటడానికి నర్సరీల సిద్ధత పరిశీలన వంటి కార్యక్రమాలు మార్చ్ 06 తేదీ నుండి 15వ తేదీ వరకు చేపట్టి ఉన్నట్టు తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం, సేవలను సమర్థంగా అందించడం ప్రతి ఉద్యోగి బాధ్యత అన్నారు.పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ప్రజారోగ్యం, రోడ్డు భద్రతా చర్యలు, వివిధ వర్గాల సంక్షేమం, కల్తీ కల్లు, మత్తు పదార్థాల నిరోధానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. రైతు సంక్షేమం,వ్యవసాయం, విద్య, యువత, క్రీడలు, మహిళల అభ్యున్నతి, పర్యావరణం తదితర అంశాలపై స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశం చేశారు.స్థానిక ప్రజా ప్రతినిధులను కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్,వైస్ చైర్మన్ తురగ సౌజన్య ,కౌన్సిలర్స్ బత్తిని రాజేశ్వరి,పుర్రె శ్రీధర్,భూక్య రాకేష్ నాయక్,కునారపు మానస,వేముల మౌనిక,తోపారపు ప్రశాంతి,కల్లెడ చిన్న ధర్మపురి,మేనేజర్ వెంకట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్,పెన్నులు అందిచిన మాజీ ఎంపీపీ దేవేందర్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (05) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి విధ్యర్దులకు మాజీ ఎంపిపి నెరెళ్ళ దేవేంధర్ ప్యాడ్,పెన్నులుఅందిచగా గురువారం 25మంది విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్, పెన్స్,స్కెల్స్‌లను పాఠశాల ఉపాధ్యాయులు పంపిణిచేశారు.పరీక్షలు రాసేందుకు ప్రోత్సహిస్తున్న మాజీ ఎంపీపీని విద్యార్థులు,పాఠశాల తరఫున ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లోప్రధానోపాధ్యాయులు భూపతి,ఉపాధ్యాయులు జంగిటి అశోక్, స్వామి,వనిత, సుమతి,రాజేంద్రప్రసాద్,భూలక్ష్మి,ఉదయ శ్రీ విధ్యర్దులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ నవీన్‌కు సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (05) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో ఇటివల మున్సిపల్ ఎన్నికలలో వైస్ చైర్మన్ గా ఎన్నికైన ఓంకారి నవీన్‌ను కరీంనగర్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టి మాజీ డిసిసి జాయింట్ సెక్రటరీ పెంట లింబద్రి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు.ఈకార్యక్రమంలో కల్లెడ నరేంధర్,హరిగెల రాకేశ్, అక్కపెల్లి రవి,బోందుగుల శ్రీకర్,తోగరి రాకేష్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా నిర్వహించాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (05) :** జగిత్యాల ఇబ్రహింపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో బాగంగా గురువారం మండల సర్పంచ్ ,పంచాయతీ కార్యదర్శుల తో ఇబ్రహింపట్నం ఎంపిడిఓ సిహెచ్ గణేష్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 6 మార్చి నుండి 12 జూన్ వరకు జరిగే 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో చేయవలసి పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ అన్ని శాఖల సమన్వయంతో పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి లకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుచించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ లు ,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, మార్చి 5 :** ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. గురువారం మెట్పల్లి మండల వెల్లుల్ల గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఇళ్ల నిర్మాణపనుల పురోగతిని సమీక్షించి,లబ్ధిదారులతో



మాట్లాడి నిర్మాణానికి ఉపయోగిస్తున్న ఇటుకలు,ఇసుక,సిమెంట్ వంటి సామగ్రి ధరలు మరియు వాటి నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు నిర్వహించాలని నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తే ప్రభుత్వ నిధులు కూడా త్వరగా విడుదల అవుతాయని, అధికారులు కూడా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహకారం అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారి పీడీ ప్రసాద్, తహసీల్దార్ నీత, ఎంపీడీవో సురేష్, ఎంపీఓ మహేశ్వర్ రెడ్డి,సర్పంచ్ గూడూరి తిరుపతి,కార్యదర్శి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నరసింహుడి దక్షిణ దిగ్యాత్ర

**చురకలు ప్రతినిధి, ధర్మపురి, మార్చి 5 :**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.బ్రహ్మోత్సవాల భాగంగా గురువారం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దక్షిణ దిగ్యాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు.స్వామి వారు ధర్మపురి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పూజ లు అందుకున్నారు.దక్షిణ దిగ్యాత్రాలో భాగంగా ప్రాచీన కాలం నుండి వస్తున్న ఆనవాయితీ ప్రకారం స్టేషన్‌లో ప్రత్యేక పూజలు అందుకుంటారు.సాయంత్రం వేళలో అందంగా అలంకరించిన సేవలపై స్వామివారిలను ఆసీనులు గావించి మేళ తాళాలతో డీజే సౌండ్స్ తో నృత్యాలు చేస్తూ స్వామి వారిని ఊరేగింపుగా పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు.స్వామివారికి పోలీస్ కుటుంబాలు మంగళహారతులతో పచ్చని తోరణాలతో ఘనంగా స్వాగతం పలికారు.పోలీసు స్టేషన్‌లో అందంగా



అలంకరించిన వేదికపై స్వామివారి ఆశీనులు గావించి వేద పండితులు దక్షిణ దిగ్యత్రలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.డీఎస్పీ రఘు చందర్,సిఐలు ఏలపాటి రామ్ నర్సింహారెడ్డి,నీలం రవి ధర్మపురి మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంఘనబట్ల దినేష్,ఆలయ కార్య నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్, ఎస్సైలు మహేష్,రవికుమార్, ఉదయ్ కుమార్,సతీష్,కృష్ణ సాగర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,ధర్మపురి మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య ఆలయ ధర్మకర్తలు కౌన్సిలర్లు భక్తులు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు..

**వెంకటేశ్వర స్వామి డోలోత్సవం, తెప్పోత్సవం...**

**కోనేటి నీటి పై విహరించిన స్వామి వారు...**

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం వెంకటేశ్వర స్వామి,తెప్పోత్సవం,డోలోత్సవం, వైభవంగా నిర్వహించారు.సాయంత్రం వేళలో గోధూళిముహూర్తాన స్వామివారి ఉత్సవమూర్తులను అందంగా అలంకరించిన సేవలపై ఆశీనులు చేసి మేల తాళాలుతో భక్తజనం తోడు రాగా ఊరేగింపుగా బ్రహ్మ పుష్కరిణి (కోనేరు) కు తీసుకువచ్చారు.కోనేటి నీటిపై హంస వాహనంపై స్వామివారిని ఐదు ప్రదక్షిణలు చేసి తెప్పోత్సవం నిర్వహించారు.అనంతరం కోనేటి మధ్య లో గల భోగమండపంలో స్వామివారిని ఊయలూగించి డోలత్సవం జరిపారు. స్వామివారి తెప్పోత్సవం జరుగు తున్నంతసేపు భక్తులు జయ జయ ధ్వనులతో గోవింద నామస్మరణతో కోనేటి పరిసరాలు మారుమోగాయి. భక్తులు స్వామివారికి బుక గులాలు చల్లి బారులుతీరి స్వామివార్లను దర్శించు కున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.అదేవిధంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా పోలీస్ అధికారులు రక్షణ కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జక్కు దేవేందర్ ఆలయ కార్య నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ వేద పండితులు అర్చకులు సిబ్బంది ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# సీపీపై ఆరోపణలు చేసిన కౌశిక్ రెడ్డి సుద్దపూస కాదు

**-ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**

**చురకలు ప్రతినిధి,కరీంనగర్, మార్చి 05 :** సమాజ హితం కోసం, కుల, మతాలకతీతంగా అహర్నిశలు పని చేస్తున్న కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలంపై,హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని, సిపి పై ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సుద్దపూస కాదని, అతడు ఒక బ్లాక్ మెయిలర్ అని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఒక ప్రకటన లో గురువారం వ్యాఖ్యానించారు. వీణవంకలో సమ్మక్క సారక్క జాతర అంశంపై,ఇటీవలే జరిగిన ఘటనలో శాంతిభద్రతల



పరిరక్షణకోసం ఎంతటి వారైనా, చట్టం ఎవరికి చుట్టం కాదని నిరూపిం చిన సమర్థవంతమైన అధికారి గౌస్ ఆలంపై కక్షగట్టి,ముందుగా తురు కోడని కులం,జాతి పేరుతో దుర్భాష లాడి, అనంతరం క్షమాపణ చెప్పి ఇప్పుడు వ్యక్తిగతంగా పోలీస్ కమిషనర్ ముస్లిం వ్యక్తి కాబట్టి కౌశిక్ రెడ్డి, బిఆర్ఎస్ నేతలు కలిసి టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. 2014లో బిఆర్ఎస్ అధికారంలో వచ్చినాటి నుంచి 2023 వరకు 9 ఏండ్ల పాలనలో ఎస్పీలు సిపిలు ఎందరో పనిచేసి, మారినప్పటికీ ఆనాడు ఎవరిపై విమర్శలు చేయని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు,నాయకులు, ఇప్పుడు సిపి గౌస్ ఆలంపై లేనిపోని ఆరోపణలు పనిగట్టుకొని ప్రచారం చేసు న్నారని విమర్శించారు.గణేష్ నిమజ్జనో త్సవం తోపాటు ప్రతి పండుగలను ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించి న మంచి అధికారిగా సిపిని కరీంనగర్ ప్రజలు ప్రశంసిస్తుంటే,కేవలం కౌశిక్‌రెడ్డి మాత్రం,తన అక్రమదందాకు సహకరిం చడంలేదని,పనిగట్టుకుని అర్థరహిత విమర్శలు చేస్తున్నాడని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆపార్టీ నాయకులు అధికా రాన్ని అడ్డుపెట్టు కొని,భూ ఆక్రమణలు చేసి,స్థానికులను భయభ్రాంతులకు గురిచేసి జైలుకు వెళ్లి వచ్చారని, ఒక ఎమ్మెల్యే,మాజీ మంత్రి అనుచరులు దేశం విడిచి వెళ్లిన సంఘటనలను గుర్తు చేశారు.సీపీపై ఆరోపణలు చేయించినంత మాత్రన కౌశిక్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కడిగిన ముత్యం లా మారిపోరని ఎద్దేవా చేశారు. కరీంనగర్ సమాజం కుల,మతాల కతీతంగా కరీంనగర్ సిపికి అండగా,మద్దతుగా నిలుస్తుంద న్నారు. తక్షణమే బిఆర్ఎస్ పార్టీ పెద్దలు స్పందించి కౌశిక్‌రెడ్డి లాంటి బ్లాక్ మెయిలర్లను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.రెండు పర్యాయాలు ముస్లింల ఓట్లతో బీఆర్ఎస్ పార్టీ గెలిచిందని గుర్తు చేశారు.గంగా జమున తహజీబ్ను కాపాడే పనిలో కేసీఆర్, కేటీఆర్ ఉంటే,ముస్లింలను కులం పేరుతో దూషిస్తూ,కౌశిక్ రెడ్డి పార్టీనిబద్నాం చేస్తున్నాడని దుయ్య బట్టారు.కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కరీంనగర్ సీపీకి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## పుష్కర ఘాట్లను పరిశీలించిన అధికారులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (05) :** తెలంగాణ రాష్ట్రంలో 2027 సం.లో జరగబోయే గోదావరి పుష్కరాల నిర్వహణ కోసం గురువారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ఫకీర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్,ములరాంపుర్,ఎర్దండి,కోమటి కోండాపుర్ గ్రామలలోని పుష్కర ఘాట్ లను మెట్‌పల్లి డియస్ పిఏ రాములు,ఇబ్రహీంపట్నం తహశీల్దార్ వరప్రసాద్,ఎస్ ఐజి నవీన్ కుమార్ గోదావరి పుష్కర ఘాట్లను పరిశీలించారు.ఈకార్యక్రమంలో అయా గ్రామలసర్పంచ్‌లు,పలు శాఖల అదికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సూర్య గ్లోబల్ స్కూల్లో స్పోర్ట్స్ మీట్




**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 5 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూర్య గ్లోబల్ స్కూల్‌లో చాంపియన్స్ చాలెంజ్ పేరిట స్పోర్ట్స్ మీట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ సీఐ కరుణాకర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికి మాత్రమే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడతాయని అన్నారు.చిన్నప్పటి నుంచే చదువుతో పాటు ఏదో ఒక క్రీడలో నైపుణ్యం సాధిస్తూ ముందుకు సాగితే రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలు సాధించే అవకాశం ఉంటుందని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్,స్థానిక సర్పంచ్ దావ తిరుపతి,పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు,మౌనిక రావు,హరిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధుల మంజూరు

**-మంత్రి అడ్లూరికి కృతజ్ఞతలు తెలిపిన చైర్పర్సన్**

**చురకలు విలేకరి, ధర్మపురి,మార్చి 5 :** ధర్మపురి పట్టణంలో పలు అభివృద్ధి పనుల కోసం సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నిధులు మంజూరు చేశారు. పట్టణంలోని మెయిన్ (కమలాపూర్ ఫీడర్) రోడ్డులో ఇండ్ల మీదుగా వెళుతున్న 11 కేవీ విద్యుత్ వైర్ల షిఫ్టింగ్ కోసం రూ.10 లక్షలు, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం సంపు



బ్రహ్మ గుండం నుండి నీరు నింపడం, వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ కోసం రూ.8 లక్షలు మంజూరు చేశారు. డిగ్రీ కాలేజీలో తరగతులు ప్రారంభం అవుతున్న సందర్భంగా కాలేజీకి సంబంధించిన రూముల మరమ్మతుల కోసం రూ.12 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధుల మంజూరుతో పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, వైస్ చైర్ పర్సన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు, ధర్మపురి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు, పట్టణ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ధర్మపురి ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### -ఎంపీడీవో సాదినేని ప్రియాంక





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 5 :** గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో సాదినేని ప్రియాంక అన్నారు. గురువారం కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచులచే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రభుత్వం ఇటీవలే ప్రకటించిన 99రోజుల ప్రభుత్వ కార్యాచరణ అమలుపై ప్రతి ఒక్క సర్పంచ్ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. దీని గ్రామస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాల ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. మార్చి 6 నుండి 16 వరకు పెండింగ్లో ఉన్న పూర్తి ఫైలు క్లియరెన్స్ చేయాలని ఆయా గ్రామాల కార్యదర్శులపై ఉందని ఆమె అన్నారు. అలాగే గ్రామాల్లో పారిశుద్ధ్యం తప్పకుండా చేయించాలని మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాల ని అలాగే త్రాగునీటిలో క్లోరినేషన్ చేయాలని పేర్కొన్నారు. వేసవికాలంలో త్రాగునీటి సమస్య లేకుండా చూసే బాధ్యత ప్రతి సర్పంచ్ పై ఉందని తమ దృష్టికి తీసుకువస్తే దాన్ని అమలు చేస్తామని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో అమల య్యేలా చూడాలని సర్పంచ్లను కోరారు. నర్సరీలో పనులు చక చక అయ్యేలా చూడాలని ఆమె సూచించారు. ఇంటి పన్నులు 100% వసూలయ్యేలా చూడాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో ఎంపి ఓ సౌమ్య, ఏపీవో లావణ్య,సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్, (కమాన్ పూర్) షీలారపు మల్లయ్య (గొల్లపల్లె), జంగిలి పోచాలు (గుండారం),పోల్ దాసరి వనిత(జూలపల్లి),పల్లె మాధవి( పెంచికలపేట),గుమ్మడి శ్రీనివాస్( రొంపి కుంట) పొన్నగంటి కుమార్ (నాగారం )బొంగోని సదయ్య (పేరా పల్లి )బంగారు కళ్యాణి,(సిద్ది పల్లె) తోబాటు కార్యదర్శిలు సూది రెడ్డి ప్రవళిక,ఝాన్సీ,అమీనా భాను,సాయి శ్రీ ఉపాధి హామీ సిబ్బంది మల్యాల కుమార్, రాజయ్య, పోల్ దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి పురోగతికై ప్రతి ఒక్కరు పాటు పడాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 5 :** కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శాఖ వారు నిర్వహిస్తున్న మూడవ విడత వార్డు సభ్యుల శిక్షణా తరగతులో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన వార్డు సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీమతి ఎన్. సావిత్రి, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మరియు డీసీపీ యూనిట్ శ్రావణ్ లు మాట్లాడుతూ మహిళల రక్షణ కై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చాయని వాటి పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం ను వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ లు 1098, 181, 14567, 155326, 15100 ల గురించి వివరించారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఎంపీడీవో శ్రీ రామ్ మోహన్ చారి, ఎంపీ ఓ. ఆరిఫ్, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

### -ట్రాకర్ సీజ్,రిమాండ్‌కు తరలింపు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 05 :** ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆలకుంట రాజు,(41) గ్రామం తిమ్మాపూర్ అను నతని ట్రాకర్‌ను గురువారం పట్టుకొని ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి,అట్టి ట్రాక్టర్ డ్రైవర్ అయిన ఆలకుంట రాజును అరెస్టు చేసి గౌరవ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా మేజిస్ట్రేట్ 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్కు పంపినట్టు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే రాహుల్ రెడ్డి  హెచ్చరించినారు.

# 15వేల రూపాయలకు పెంచాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 5 :** కమాన్‌పూర్ మండలంలోని పారిశుధ్య కార్మికులకు 15వేల రూపాయల కు పెంచాలి అని కమాన్ పూర్ మండల సర్పంచులు ఎంపీడీవో సాదినేని ప్రియాంకకు గురువారం వినతిపత్రం సమర్పించారు. పారిశుధ్య కార్మికులకు 9500 మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుందని దీంతో వారి జీవితాలను 15వేల రూపాయలకు పెంచాలని ఆ వినతిపత్రంలో కోరారు. పారిశుధ్య కార్మికులు రాత్రనకా పగలనకా పనిచేయడం జరుగుతుందని మురికి కాల్వలో సైతం వారు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కాలంలో 9500 ఎటూ సరిపోవని వారి కుటుంబాలకు సరిపోయేంత సుమారు 15వేల రూపాయలకు పెంచితే బాగుంటుందని కోరారు. ఈ కార్యక్రమంలో ,సర్పంచులు రంగు సత్యనారాయణగౌడ్,(కమాన్ పూర్)  షీలారపు మల్లయ్య (గొల్లపల్లె), జంగిలిపోచాలు (గుండారం),పోల్ దాసరి వనిత( జూలపల్లి), పల్లె మాధవి(పెంచికలపేట),గుమ్మడి శ్రీనివాస్(రొంపి కుంట) పొన్నగంటి కుమార్ (నాగారం)బొంగోని సదయ్య (పేరా పల్లి)బంగారు కళ్యాణి,(సిద్ది పల్లె) తదితరులు పాల్గొన్నారు.

# 100% హాజరు కలిగి ఉన్న విద్యార్థులకు బహుమతులు

### -కమల ఫౌండేషన్ అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 5 :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూలసాలలో విద్యార్థుల్లో క్రమశిక్షణ,బాధ్యతాభావం మరియు చదువుపై ఆసక్తిని పెంపొందించాలనే మహత్తర సంకల్పంతో కమల ఫౌండే షన్ అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు జూన్ 2025 నుండి ప్రత్యేక కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతీ నెల 100%హాజరు సాధించిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ బహుమతులు అందజేయడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి నెలలో 100% హాజరు కలిగి ఉన్న 14 మంది విద్యార్థిని విద్యార్థులకు సుమారు ?3000/- విలువైన ప్రోత్సాహక బహుమతులను ఈ రోజు ఘనంగా అందజేశారు. ఈ బహుమతులను గ్రామ ఉపసర్పంచ్ కేశవేణి అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అబ్దుల్ హాయ్ జావీద్,మరియు పాఠశాల ఉపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ,విద్యార్థుల హాజరు పెంపొందించేందు కు మరియు చదువుపై ఆసక్తి కలిగించేందుకు సాదుల వెంకటేశ్వర్లు చేపడుతున్న ఈ మంచి కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపసర్పంచ్, ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులు అభినందించారు. ఇటువంటి ప్రోత్సాహక చర్యలు విద్యార్థుల్లో పోటీ భావనను పెంచి,పాఠశాల హాజరు శాతం గణనీయంగా పెరగడానికి దోహదపడుతు న్నాయని వారు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మారాలని ఆశిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

# ఈనెల 7న న్యాయ నిర్మాణ్ భవన్‌కు శంకుస్థాపన

### -అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 05 :**

జిల్లా కేంద్రంలో నూతన న్యాయస్థాన భవన సముదాయానికి శ్రీకారం జరగనుంది. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా రూపు దిద్దుకోనున్న న్యాయస్థాన భవనానికి ఈ నెల 7 వ తేదీ శని వారం ఉదయం 10గం.లకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి నీరజ వెల్లడించారు. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాం జి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. వీరితోపాటు జస్టిస్ పి శ్యామ్ కోసి, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయ సేన్ రెడ్డి, జస్టిస్ వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, జస్టిస్ జె శ్రీనివాస్ రావు, జస్టిస్ నందికొండ నర్సింగరావు తదితరులు హాజరవుతున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లాలో అధికార అనధికార ప్రముఖులు న్యాయవాదులు న్యాయస్థానం ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# ఇసుక లేక చివరి దశలో ఆగిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

**-మైనింగ్ కొలతలు అంటూ 15 రోజులు గడిచిన అనుమతించని ఇసుక**
**-కలెక్టర్ వెంటనే స్పందించి ఇసుకకు పర్మిషన్ ఇవ్వాలని లబ్ధిదారులు వేడుకోలు**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 05 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల సుమారు 15 రోజుల నుండి ఇసుకకు పర్మిషన్లు లేక చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నిలిచిపోయాయి,ఎల్లారెడ్డిపేట మండలంలో ప్రభుత్వం నిరుపేదల ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు దశలవారీగా మంజూరు చేయగా చాలామంది పేద ప్రజల ఇండ్లు చివరిదశలో అనగా ఇసుక లేక ప్లాస్టర్,మరికొన్ని ఇండ్లు స్లాబ్ లెవల్లో నిలిచిపోయాయి.వెంకటాపురం, అగ్రహారం,నారాయణపూర్ నుండి రావాల్సిన ఇసుక ఇంద్రమ్మ లబ్ధిదారులు డీడీలు కట్టి ఎమ్మార్వో ఆఫీస్‌లో జమచేసి కుప్పలు తెప్పలుగా డిడీలు పడి ఉన్నాయి.ఎమ్మార్వో గారిని లబ్ధిదారులు అడగగా మైనింగ్ వాళ్ల కొలతలు ఉన్నాయని కలెక్టర్ పర్మిషన్ ఇస్తే గాని ఇసుక రాదని తేల్చి చెప్పారు, సామాన్య ప్రజలు కలెక్టర్కు బాధలు చెప్పుకోలేక,సాహసం చేయలేక ఇండ్ల నిర్మాణం పనులు నిలిపివేసి కుమిలి పోతున్నారు కలెక్టర్ వెంటనే స్పందించి ఇసుకకు పర్మిషన్ ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

**రెండు రోజుల్లో ఇసుక ప్రారంభం కాకపోతే గొల్లపల్లి బస్టాండ్ లో ధర్నా చేస్తాం**

**సర్పంచ్ కొండ రమేష్ గౌడ్**

సర్పంచుల మాట పట్టించుకోని అధికారులు,ఆగిన ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ భవనాలు,ప్రైవేటు ఇండ్లు, అధిక ధరలకు అమ్ముకుంటున్న ఇసుక సూరులు రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలంలో సుమారు నెలరోజులుగా ఇసుక పర్మిషన్లు లేక, ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ భవనాలు, ప్రైవేట్ ఇండ్లు నిలిచిపోయాయని గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ తెలిపారు. వివరాల్లోకి వెళితే గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ మాట్లాడుతూ... గత నెల రోజులుగా మండలంలో ఇసుక రావడంలేదని ఇసుక లేక ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, కాంట్రాక్టర్లు, ప్రైవేటు ఇండ్ల యజమానులు లబోదిబోమంటున్నారని తెలిపారు, కొండ రమేష్ గౌడ్ పలుమార్లు మండల తాసిల్దార్ కు విన్నవించిన రేపు, మాపు అంటూ కాలం గడుపుతున్నారని, అనేకమంది డిడిలు పెండింగ్లో ఉన్నాయని, బొప్పాపూర్ హైస్కూలు సందర్శనకు వచ్చిన కలెక్టర్కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తెలిపారు, రెండు రోజులలో ఇసుకకు పర్మిషన్ ఇవ్వకపోతే గొల్లపల్లి బస్టాండ్ వద్ద గ్రామస్తులతో,నాయకులతో కలిసి ధర్నా చేస్తామని పిలుపునిచ్చారు,ఇసుక సూరులు గొల్లపెల్లికి రెండు వేలకు ఇసుకను గతంలో విక్రయించగా, అధికారుల అండదండలతో 3000 నుంచి 4000రూపాయలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు గ్రామానికి స్కేల్ రూపకంగా ఇసుకను అమ్మేలా చర్యలు తీసుకోవాలని అధిక ధరలకు ఇసుకను విక్రయిస్తే ధర్నాకు పూనుకుంటామని తెలిపారు.

# పిఎంకెవివైకు దరఖాస్తు చేసుకోండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి) మార్చి 5 :** ప్రభుత్వ ఐ.టి.ఐ పెద్దపల్లి నందు పి ఎం కె వి వై (ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన) క్రింద ఈ క్రింద తెలుపబడిన ట్రేడ్స్‌లలో స్వల్ప కాలిక శిక్షణకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి కోరారు. 1. సి.ఎన్.సి ఆపరేటర్ (విఎంసి2.ఎలక్ట్రికల్ వెహికల్ సర్వీస్ లీడ్ టెక్నీషియన్, 3. త్రీ డి ప్రింటింగ్ ఆపరేటర్ పైన తెలుపబడిన స్వల్ప కాలిక ట్రైనింగ్ కోర్సులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు క్రింద తెలుపబడిన ధ్రువపత్రాల ప్రతులు మరియు బయోడేటా అందజేయాలని కోరారు: ఎందుకుగాను- విద్యార్హత సర్టిఫికెట్ల ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం,బ్యాంక్ పాస్ బుక్ తాజా ఫోటోలు - 02,ఆసక్తి గల అభ్యర్థులు ప్రభుత్వ ఐ.టి.ఐ పెద్దపల్లి నందు సంప్రదించాలని కోరారు. ఇతర వివరాలకు (6303662956,8500467552) సంప్రదించాలని కోరారు.ఈనెల ఆరో తేదీ చివరి తేదీ అని పేర్కొన్నారు.ఈనెల 7వ తేదీ నుండి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని సూచించారు.

# అంగన్వాడి సెంటర్లో యూనిఫామ్ పంపిణీ



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 05 :** వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్లో గురువారం ఆరోగ్యలక్ష్మి నూతన కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలకు గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్, పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా యూనిఫామ్ అన్నప్రాసన లబ్ధిదారులకు టి హెచ్ ఆర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీల బలోపేతానికి ఆరోగ్య లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని,గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు,ప్రీస్కూల్ పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గుడ్లు,పాలు, పౌష్టికాహారం,బాలామృతం,కురుకురేలను అందిస్తూ,మహిళల ఆరోగ్య సంక్షేమానికి కృషి చేస్తుందని,గర్భిణీ మహిళలు,బాలింతలు,పిల్లలకు ఆరోగ్య సంరక్షణకు సరైన సమయంలో టీకాలు వేయించాలనే కోరారు.అంగన్వాడి టీచర్ మల్లీశ్వరి,ఆయా, గర్భిణీలు,బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర ఘాట్‌ను సందర్శించిన నగర మేయర్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 5 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గం గోదావరి నది తీరాన జరిగే అటువంటి పుష్కర ఘాటును రామగుండం శాసనసభ్యులు ఆదేశాల మేరకు నగర మేయర్ మహంకాళి స్వామి డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా నగర మేయర్ మహంకాళిస్వామి మాట్లాడుతూ వచ్చే సంవత్సరం జూన్ లో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు దృష్టిలో ఉంచుకొని ఎంఎల్ఎ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఘాట్‌ల నిర్మాణం, భక్తుల సౌకర్యార్థం ఇతరత్రా సౌకర్యాలు కల్పించేందుకు సమగ్ర డిపిఆర్ తయారు చేయనున్నట్లు రామగుండం నగర మేయర్ మహంకాళిస్వామి వెల్లడించారు.మునిసిపల్,నీటి పారుదల శాఖ ఇంజనీర్లు,కార్పొరేటర్లు,కన్సల్టన్సీ సంస్థ ప్రతినిధులతో కలసి ఆయన అంతర్గాం గోదావరి నది,గోదావరి ఖని పుష్కర ఘాట్,మల్కాపూర్ శివారు, సింగరేణి ఇన్‌టేక్‌వెల్,జనగామ తదితర చోట్ల గోదావరి నదీ తీరాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నెండు సంవత్సరాలకు ఒక సారి వచ్చే పుష్కరాల సంధర్భంగా పుష్కరస్నానానికి రామగుండంకు రాష్ట్రశీ నలుమూలల నుండి లక్షలాదిగా విచ్చేసే సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసేందుకు సకాలంలో పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఎంఎల్ఎ ఆదేశించారని అన్నారు.ఈ మేరకు డిపిఆర్ తయారు చేయడానికి ఆయా ఇంజనీర్లతో కలిసి గోదావరి నదీతీర ప్రాంతాలను సందర్శించడం జరుగుతున్నదని అన్నారు.ఏడాది కన్నా ముందే ప్రతిపాదనలు తయారుచేసి ఎంఎల్ఎ ఆద్వర్యంలో ప్రభుత్వానికి సమర్పించి నిధులు మంజూరు చేయించి పుష్కరాల ప్రారంభానికి ఆరునెలల ముందే అవసరమైన సౌకర్యాలన్నీ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. అనంతరం పుష్కర ఘాటుల నిర్మాణంపై ఎస్కే కన్సల్టెన్సీ రూపొందించిన మ్యాప్ను నగరపాలక సంస్థ కార్యాలయంలో పరిశీలించడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి,డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య,వివిధ గ్రామాల సర్పంచులు దార వేణి జ్యోతి-పరమేష్, ఆంగోతు రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంద్రు హనుమాన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉరిమెట్ల రాజలింగం, గజ్జల నాగరాజ్ సింగం కిరణ్ గౌడ్ మాజీ ఎంపిటిసి గౌడ సంఘం అధ్యక్షులు కోల రామ్మూర్తి గౌడ్, పూదారి సత్తయ్య గౌడ్, కంపెల్లి సంతోష్,గీట్ల శంకర్ రెడ్డి,గొర్రె చందు, మాజీ ఎంపీటీసీ సత్యం,గోలివాడ శ్యామ్,నక్క రాజ్ కుమార్, కార్పొరేటర్లు ధూళికట్ట సతీష్, నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , డి ఇ ఇ లు షాభాజ్ , జమీల్ , చంద్రమౌళి , టి పి ఎస్ నవీన్ , నీటి పారుదల శాఖ డి ఇ శరత్ బాబు,నాయకులు సింగరేణి శ్రీనివాస్, ఎస్ కె కన్సల్టెన్సీ ప్రతినిధి రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు వేళల ప్రకారం భోజనం పెట్టాలి

**-జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (05) :** అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు వేళల ప్రకారం భోజనం పెట్టాలని జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి రాజ్ కుమార్ అన్నారు. ఇబ్రహింపట్నం మండలం లోని డబ్బ గ్రామంలో అంగన్వాడి కేంద్రాలను జిల్లా సంక్షేమ అధికారి గురువారం ప్రభుత్వ పాఠశాలలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలకు వేళల ప్రకారం భోజనం పెట్టి, ప్రతిరోజు గుడ్లు ఇవ్వాలని అన్నారు, కేంద్రంలో ఉన్న గర్భిణీల, బాలింతల, పిల్లల రిజిస్టర్ లను ,పిల్లల ఎత్తును, బరువులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ సూపర్వైజర్ ప్రతిభ, అంగన్వాడీ టీచర్ సుందరగిరి గంగామణి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఈటల



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 05 :** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు గ్రామంలో శ్రీ గణపతి, శ్రీ పార్వతీ సమేత శ్రీ మహాలింగేశ్వర స్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా జరగగా ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎంపీ ఈటల రాజేందర్ చేశారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి,బీజేపీ నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, పెద్ది మల్లారెడ్డి, ఎనగంటి శ్రీనివాస్ యాదవ్, చొప్పరి వేణు, రమేష్ గౌడ్, రాజారామ్ గౌడ్, నవీన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలలో మొక్కులు తీర్చుకున్న భక్తులు

**రామ కిష్టయ్య సంగన భట్ల**

బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా గురు వారం నిర్వహించిన శ్రీవేంకటేశ్వర డోలోత్సవ సందర్భంగా, వంశపారం పర్య ఆచార ఆచరణ నేపథ్యంలో రాష్ట్రం నలుమూలలనుం కాక, మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాలనుండి ఏతెంచిన భక్తజనం దేవస్థానంలో మొక్కులు తీర్చుకున్నారు. పిల్లా పాపలతో గోదావరి నదికి మూటా ముళ్ళే నెత్తిన పెట్టుకు వచ్చిన భక్తులు, మంగళ స్నానాలను ఆచరించి, గోదావరి మాతను అర్చించి, దానధర్మాదులను ఆచరించి, వివిధ ఆలయాలలో దైవ దర్శనాలు చేసుకున్నారు. శ్రీవేంకటేశ్వర మందిరంలో చిరకాల వాంఛలు ఈడేర్చాలని ప్రార్థిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు.



**హోమశాలలో ప్రత్యేక పూజలు**

శ్రీ వేంకటేశ్వర తెప్పోత్సవ, డోలోత్సవ నిర్వ హణదినమైన ఆది వారం దేవస్థానంలో ప్రత్యేక బ్రహ్మోత్సవ పూజలు నిర్వహించారు. దేవస్థాన వంశపారంపర్య యాజ్ఞికులు, దేవతా పౌరోహితులు కండాలై పురుషోత్తమా చార్య, ఆస్థాన వేదపండితులు రమేశ శర్మల ఆధ్వర్యంలో, అర్చకులు నేరేళ్ళ శ్రీనివాసా చార్య, మోహనా చార్య, కిరణ్, వంశీ, విజయ్ ఉదయం నుండి యాగశాలకు స్వాముల ఉత్సవ మూర్తులను వేంచేపుచేసి, బ్రహ్మకలశ పూజ, ధ్వజారోహణము, తిరుక్కళ్యాణం, నిత్య హోమ పంటపంలో కలశ, విశ్వక్సేన, కర్మణః, పుణ్యావాచనం, అగ్నిద్యానం, వాసుదేవ, నారాయణ మంత్ర హవనం, సమిద్ధ హోమం, పంచసూక్త హవనాలు, ద్వాదశ దేవతా హోమాలు, సప్తావరణ హోమాలు, అష్టమంగళ, మూర్తి, సుదర్శన, విశ్వక్సేన, సర్వదేవతా, గరుడ హవనాలు, మూల మంత్ర హోమాలు, స్థాపిత దేవతా హవనములు, దోష పరి హారార్ధం నవగ్రహ, నక్షత్ర హోమాలు నిర్వహించారు. మద్యాహ్నం బలి ప్రదానం, అష్ట దిక్పాలకుల ధ్వజారో హణం, గరుడ బ్రహ్మలకు బలిప్రదానం గావించగా, భక్తులు పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలలో పాల్గొని, కానుకలు, ముడుపులు, మొక్కులు చెల్లించు కున్నారు. దేవస్థానం పక్షాన భక్తులందరికీ ఉచిత అన్నదానం గావించారు. స్థానిక ఆర్యవైశ్యులు, విద్యార్థులు స్వచ్ఛంద సేవకులుగా సేవలందించి, భక్తుల, యాత్రికుల ప్రశంసాపాత్ములైనారు. దేవస్థానం ఈ శ్రీనివాస్, చైర్మన్ జక్కు రవీందర్, సభ్యులు, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సిబ్బంది, స్వచ్ఛంద సంఘాల బాధ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

బ్రహ్మోత్సవాలలో భాగంగా శేషప్ప కళా వేదికపై సంగీత రత్న కొరిడే నరహరి శర్మ ఆద్వర్యంలో దేవస్థానం పక్షాన నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ట్రస్టు బోర్డు చైర్మన్ జక్కు రవీందర్, ధర్మ కర్తలు గాయకులను సత్కరించారు.

**ప్రశంసా పాత్రం... అన్నపూర్ణ సమితి సేవాభావం**

స్థానిక అన్నపూర్ణ సేవా సమితి బ్రహ్మోత్సవాలలో చేస్తున్న సేవలు ప్రశంసాపా త్రాలు అవుతున్నాయి. సామాజిక సేవే పరమావధిగా పట్టణ వాసులకు ఎన్నో ప్రజాహిత సేవలు అందిస్తున్న సేవాసమితి, ఈ సారి బ్రహ్మోత్సవాలలో అనుదినం దేవస్థానం ...గోదావరి మార్గంలో భక్తుల దాహార్తి తీర్చేందుకు శీతల పానీయాలు, త్రాగునీరు అందిస్తున్నారు. ప్రధానంగా తెప్పోత్సవం, డోలోత్సవాల సందర్భంగా లస్సీ మజ్జిగ అందించి ప్రశంసలను పొందుతున్నారు. పెద్దంభట్ల నరేందర్ శర్మ నేతృత్వంలో , కొరిడే శంకర్, గుండి రామనాథం, కోరిడే దత్తాత్రేయ, మధు శంకర్, కషోజ్జల రాజేశ్వర శర్మ, అలువాల దత్తాత్రి, సంగన భట్ల నరేందర్, లక్ష్మీకాంత్, బావి మురళి తదితర సేవా సమితి బాధ్యులు స్వచ్ఛంద సేవలు అందించి ప్రశంసలను అందుకుంటున్నారు.

# సాధ్యమైనంత త్వరగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి

**-గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి**
**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-సిరిసిల్లలో పలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన**

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 05 : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాధ్యమైనంత త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నాలుగో వార్డులో ఎలిగేటి రూపిక, కొండబత్తిని పండరి, కొయ్యాడ మానస ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటుండగా,కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు మొదలు పెట్టారో ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని సూచించారు. హౌసింగ్. మున్సిపల్ అధికారులు ఇండ్ల నిర్మాణాల ఫోటోలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.సమావేశంలో హౌసింగ్ పీడీ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రంలో కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, కనీస వసతుల కల్పనను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు.పరిశీలనలో తహసీల్దార్ మహేష్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.



# బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్ల పై క్రిమినల్ కేసులు నమోదు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి), మార్చి 05 :** బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హెచ్చరిం చారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెండింగ్ సిఎంఆర్ రైస్ బకాయిల పై డిసిపి రాం రెడ్డి, అదనపు కలెక్టర్ డి.వేణ తో కలిసి సంబంధిత రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అనేక సార్లు గడువు ఇచ్చినప్పటికీ సిఎంఆర్ లక్ష్యం మేరకు బియ్యం ఇవ్వని రైస్ మిల్లర్లకు విధించిన జరిమానా రుసుము శనివారం నాటికి చెల్లించాలని లేనిపక్షంలో క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగు తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఖరీఫ్ ,రబీ సీజన్ సంబంధించి రికార్డుల మీద ఉన్న ధాన్యం మిల్లులు లో కనిపించడం లేదని, దీనికి సంబంధించి మిల్లర్ల నుంచి ధాన్యానికి సంబంధించిన బకాయిలు వసూలు చేస్తున్నట్లు తెలిపారు.బకాయిలు చెల్లించని మిల్లర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయడం తో పాటు బ్లాక్ లిస్టులో పెడతామని కలెక్టర్ హెచ్చరించారు.డిఫాల్టర్లుగా గుర్తించడం విలువలకు సంబంధించి ఓనర్లు, డైరెక్టర్, లీజు దారులు, కుటుంబ సభ్యుల ఆస్తులపై లావాదేవీలు జరగకుండా కట్టడి చేస్తామని అన్నారు.డిసిపి రాంరెడ్డి మాట్లాడుతూ, రైస్ మిల్లర్లు డిఫాల్టర్లుగా మారితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని, అనవసరంగా జైలుకు వెళ్ళాల్సి వస్తుందని,అటువంటి పరిస్థితి తెచ్చుకోకుండా బకాయిలు సకాలంలో చెల్లించాలని అన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఎసిపి రమేష్ పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలి నివాసంపై దాడి

**-ఇంటి ముందు కుర్చీలు, టెంట్ ధ్వంసం**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,మార్చి 5 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణి నివాసంపై బిజెపిపార్టీ నుండి సస్పెండ్ అయిన పలువురు నాయకులు గురువారం దాడికి పాల్పడ్డారు. గురువారం నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ విలేకరుల సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో డా.శ్రావణి నివాసం ముందు ఏర్పాటు చేసిన టెంట్, కుర్చీలను సస్పెండ్ అయిన బిజెపి నాయకులు ధ్వంసం చేశారు. డా.శ్రావణి కుటుంబసభ్యులను బెదిరిస్తూ దాడికి యత్నించడంతో విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితి అదుపు చేసి దాడికి పాల్పడిన నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## తారకరామ్‌నగర్‌లో అక్రమ నిర్మాణాలు

**-అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం**

**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 5** : జగిత్యాల పట్టణంలోని తారక రామ్ నగర్‌లో కొంతమంది వ్యక్తులు మున్సిపల్ అనుమతులు లేకుండానే ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.పట్టాలు లేని స్థలాల్లో కూడా రాత్రికి రాత్రే బేస్‌మెట్లు వేస్తూ నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు తెలిపారు.ఈ అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు.



అనుమతులు లేకుండా నిర్మాణాలు కొనసాగుతుండటంతో భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశముందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి,సంబంధిత వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

## ఇంటర్ మొదటి సంవత్స ఏడవ రోజు పరీక్ష ప్రశాంతం

**-ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 5** : ఇంటర్ మొదటి సంవత్సరం మ్యాథమెటిక్స్ ఐబి/ జంతు శాస్త్రం/ చరిత్ర పరీక్షకు (96%) మంది విద్యార్థులు హాజరయ్యారు. పెద్దపల్లి జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ఏడవ రోజు గురువారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఏడవ రోజు ఇంటర్ మొదటి సంవత్సరం మ్యాథమెటిక్స్ ఐబి / జంతు శాస్త్రం/ చరిత్ర భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (4306) మంది హాజరు కావాల్సి ఉండగా, (4176)మంది హాజరు కాగా,(130) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఏడవ రోజు 96శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఓ వెంకటేష్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 05 :** ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఓ వెంకటేష్‌ను గురువారం బదిలీ చేస్తూ రాష్ట్రపోలీస్ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈయన గతంలో వేములవాడ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా పని చేశారు.ఇక్కడ పనిచేసిన సీఐ శ్రీనివాస్‌గౌడ్ మల్టీజోన్ ఐ జిపి ఆఫీస్ హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు.



# ఎర్ర జెండా నీడలో నలభై ఏళ్ల పోరాటం : గణపతి ప్రయాణం

## -రెడ్ కారిడార్ క్షీణతలో ఒక అధ్యాయం: గణపతి లొంగుబాటు నిర్ణయం ప్రభావం



**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

భారతదేశ రాజకీయ చరిత్రలో సాయుధ ఉద్యమం ఒక విభిన్న అధ్యాయంగా నిలిచింది.ఆ అధ్యాయానికి ప్రతీకగా మారిన పేరు ముప్పాళ లక్ష్మణ్‌రావు,"గణపతి"గా ప్రసిద్ధి పొందిన వ్యక్తి.ఇటీవల వెలువడు తున్న లొంగుబాటు వార్తల నేపథ్యంలో ఆయన జీవితం,ఉద్యమ ప్రయాణం, దేశ రాజకీయ–సామాజిక పరిణామాల పై వాటి ప్రభావం మళ్లీ చర్చకు వచ్చింది. ఒక వ్యక్తి నిర్ణయం వెనుక దాగి ఉన్న దశాబ్దాల చరిత్రను, పూర్వాపరాలను, గణాంకాలను సమగ్రంగా పరిశీలించడం అవసరం.

**1967లో పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్బరి**

గ్రామంలో రైతుల తిరుగుబాటు భారత రాజకీయ దిశను ప్రభావితం చేసింది.భూస్వామ్య వ్యతిరేక పోరాటం గా ప్రారంభమైన ఆ ఉద్యమం "నక్సల్బరి" పేరుతో దేశవ్యాప్తంగా విస్తరించింది.విద్యార్థి యువత, సామాజిక అసమానతలపై ఆవేదన కలిగిన వర్గాలు ఈ సిద్ధాంతానికి ఆకర్షితులయ్యాయి.గ్రామీణ భారతంలో భూమి పంపిణీ,కూలీల హక్కులు, గిరిజనుల జీవనాధారాల పరిరక్షణ వంటి అంశాలు ఆ ఉద్యమానికి మూల సూత్రాలుగా నిలిచాయి.ఆ ప్రభావంలోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ప్రస్తుత జగిత్యాల జిల్లా లోని మండల కేంద్రం అయిన బీర్ పూర్ గ్రామానికి చెందిన ముప్పాళ లక్ష్మణ్‌రావు యువకుడిగా వామపక్ష భావజాలం వైపు మళ్లాడు. 1970లలో ఆంధ్రప్రదేశ్‌లో విస్తరించిన సాయుధ గుంపుల్లో చేరి,తరువాత పీపుల్స్ వార్ గ్రూప్‌లో ప్రముఖ పాత్ర పోషించాడు. కొండపల్లి సీతారామయ్య నాయకత్వంలో ఏర్పడిన ఈ సంస్థ తెలంగాణ--ఆంధ్ర అటవీ ప్రాంతాల్లో గెరిల్లా యుద్ధవ్యూహాలతో కార్యకలాపా లు సాగించింది. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ నిర్మాణం, గిరిజన యువతను ఆకర్షించడం, భూస్వామ్య వ్యతిరేక ప్రచారం వంటి కార్యక్రమాల్లో గణపతి సక్రియంగా పాల్గొన్నాడు.

**2004లో పీపుల్స్ వార్ గ్రూప్ మరియు మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంటర్**

విలీనమై కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) గా మారడం ఎడమచేయి అతివాద చరిత్రలో కీలక మలుపు. ఈ విలీనంతో దేశవ్యాప్తంగా ఉన్న విభిన్న గుంపులు ఒకే కేంద్రీయ నాయకత్వం కిందకి వచ్చాయి.ఆ సమయంలో గణపతి ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు స్వీకరించి ఉద్యమానికి వ్యూహాత్మక దిశనిచ్చాడు. దండకారణ్య అటవీ ప్రాంతం కార్యకలాపాల కేంద్రం గా మారింది.2004--2014 మధ్య కాలంలో దేశవ్యాప్తంగా మావోయిస్టు కార్యకలాపాలు గణనీయంగా పెరిగాయి.అధికార గణాంకాల ప్రకారం ఈ దశాబ్దంలో సుమారు 14,800కు పైగా హింసాత్మక ఘటనలు నమోదయ్యాయి; 6,000కు పైగా ప్రాణనష్టం సంభవించింది. భద్రతా దళాలు,మావోయిస్టులు,సాధారణ పౌరులు–మూడు వర్గాలూ ఈ ఘర్షణ ల్లో బలయ్యారు.ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్, ఒడిశా,జార్ఖండ్,మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో దాడులు తీవ్రరూపం దాల్చాయి.2009లో కేంద్ర ప్రభుత్వం "ఆపరేషన్ గ్రీన్ హంట్" పేరుతో విస్తృత భద్రతా చర్యలు ప్రారంభించింది.అటవీ ప్రాంతాల్లో సైనిక శక్తిని పెంచడం,ప్రత్యేక బలగాలను నియమించడం, ఇంటెలిజెన్స్ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి చర్యలు తీసుకుంది.ఈ చర్యల ఫలితంగా 2014 తరువాత హింసాత్మక ఘటనలు క్రమంగా తగ్గుముఖం పట్టాయి.2014-2024 మధ్యకాలంలో ఘటనలు సుమారు 7,100కు తగ్గి,మరణాల సంఖ్య 1,800కు చేరినట్లు కేంద్ర సమాచారం సూచిస్తుంది.ఒకప్పుడు 126 జిల్లాలను ప్రభావితం చేసిన ఎడమచేయి అతివాదం ప్రస్తుతం సుమారు 10--12 జిల్లాలకు మాత్రమే పరిమితమైం దని అధికార నివేదికలు చెబుతున్నాయి. 2024లో సుమారు 475 మంది మావోయిస్టులు లొంగిపోగా, 2025లో ఈ సంఖ్య వెయ్యి దాటిందని భద్రతా వర్గాలు ప్రకటించాయి. ఇదే కాలంలో భద్రతా దళాల చర్యల్లో వందలాది మావోయిస్టు కాడర్లు మరణించినట్లు కూడా గణాంకాలు వెల్లడిస్తున్నాయి.ఈ పరిణామాల్లో గణపతి వ్యక్తిగత పరిస్థితులు కూడా కీలకమయ్యాయి. ఆరోగ్య సమస్యలు, వయోభారం కారణంగా 2018 ప్రాంతంలో ఆయన ప్రధాన కార్యదర్శి బాధ్యతల నుండి తప్పుకోవడం జరిగింది.నాయకత్వ మార్పులు,అంతర్గత విభేదాలు, సాంకేతిక నిఘా వ్యవస్థల పెరుగుదల--ఇవి ఉద్యమ సామర్థ్యాన్ని దెబ్బ తీశాయి.గిరిజన ప్రాంతాల్లో రహదారులు,విద్యా సదుపాయాలు, మొబైల్ కనెక్టివిటీ విస్తరించడం వల్ల భూగర్భ కార్యకలాపాలు కష్టతర మయ్యాయి.ఇటీవల వెలువడుతున్న లొంగుబాటు వార్తలు ఈ క్రమంలో ప్రత్యేక ప్రాధాన్యం సంతరించు కున్నాయి.గణపతి స్వచ్ఛందంగా లొంగుతారా? లేక ఇప్పటికే గోప్యంగా చర్చలు జరిగాయా? అన్నది స్పష్టత పొందాల్సి ఉంది.అయితే ఒక విషయం మాత్రం స్పష్టం–ఒక దశాబ్దాలపాటు అత్యంత వాంఛనీయుడిగా ప్రకటించ బడిన నాయకుడు లొంగితే, అది ఉద్యమ చరిత్రలో సంకేతాత్మక మలుపు అవుతుంది.ఇది కేవలం ఒక వ్యక్తి మార్పు కాదు; ఒక సిద్ధాంత--సాయుధ ప్రయాణానికి సంబంధించిన చారిత్రక దశ. అయితే దీనిని పూర్తిస్థాయి ముగింపుగా చూడటం సరికాదు. ఎందుకంటే సామాజిక అసమానతలు, భూహక్కుల సమస్యలు,గిరిజనుల జీవనోపాధి సంక్షోభం వంటి మూల కారణాలు ఇంకా పూర్తిగా పరిష్కరించ బడలేదు.కేవలం భద్రతా చర్యలతో ఉద్యమం తగ్గినా,శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర అభివృద్ధి విధానాలు, పారదర్శక పాలన,స్థానిక ప్రజల భాగస్వామ్యం అవసరం.గణపతి జీవితం విరుద్ధాల సమాహారం.ఒకవైపు సిద్ధాంతవేత్తగా రచనలు చేసిన వ్యక్తి; మరోవైపు హింసాత్మక పోరాటాలకు నాయకత్వం వహించిన వ్యక్తి.ఒకవైపు గిరిజన హక్కుల పరిరక్షణ నినాదాలు; మరోవైపు నిరపరాధుల ప్రాణనష్టం.ఈ విరుద్ధాలను అర్థం చేసుకోకుండా ఆయన ఉద్యమ రీతిని పూర్తిగా అర్థం చేసుకోవడం సాధ్యం కాదు.లొంగుబాటు జరిగితే చట్టపరమైన ప్రక్రియలు, విచారణలు, బాధితులకు న్యాయం వంటి అంశాలు ముందుకు వస్తాయి. అదే సమయంలో ఆయన అనుభవాలు ఉద్యమ అంతర్గత గమనాన్ని వెలుగులోకి తెచ్చే అవకాశమూ ఉంటుంది. చరిత్రలో అనేక సాయుధ ఉద్యమాలు కాలక్రమేణా రాజకీయ ప్రధాన ప్రవాహంలో కలిసి పోయాయి. కొన్ని క్షీణించాయి. గణపతి పరిణామం కూడా ఆ దిశగా ఒక సూచన కావచ్చు.మొత్తంగా చూస్తే, ముప్పాళ లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి ప్రయాణం భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఒక సవాలు, ఒక పాఠం. సాయుధ మార్గం, ప్రజాస్వామ్య మార్గం మధ్య ఉన్న విభేదం, అభివృద్ధి--భద్రతా సమతుల్యత, సామాజిక న్యాయం సాధన---ఇవి గణపతి ప్రయాణంలో అంతర్లీనంగా ఉన్నాయి. లొంగుబాటు సందర్భం దేశానికి ఒక ఆత్మపరిశీలన క్షణం. సమగ్ర అభివృద్ధి, న్యాయ సమ్మత పాలన, ప్రజల విశ్వాసం---ఈ మూడు స్తంభాలపై దృష్టి కేంద్రీకరించినప్పుడే ఇలాంటి ఉద్యమాల అవసరం శాశ్వతంగా తగ్గుతుంది. గణపతి ఉద్యమ జీవితం ఆ దిశగా ఒక చరిత్ర బోధ.

# గోదావరిపుష్కరాల మంత్రివర్గ ఉపసంఘ సభ్యునిగా మంత్రి అడ్లూరి

## -సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి అడ్లూరి



**చురకలు,విలేఖరి, వెల్గటూర్,మార్చి 5 :** రాబోయే 2027 గోదావరి పుష్కరాల నిర్వాహనకుగాను ఏర్పాటు చేసిన కేబినెట్ మంత్రుల సబ్ కమిటీలో సభ్యునిగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్‌ను నియమిస్తూ అదనపుబాధ్యతలు కట్టబెట్టింది.గోదావరిపుష్కరాలనుఅత్యంత వైభవంగా నిర్వహించేందుకు, పుష్కరాల ఏర్పాట్ల,నిర్వాహన బాధ్యతలు ఈ సబ్ కమిటీకి అప్పగించింది.ఈ మంత్రి వర్గ ఉపసంఘానికి రాష్ట్ర మంత్రి శ్రీదుద్దిళ్ల శ్రీధర్‌బాబును చైర్మన్‌గా మరో 7గురు మంత్రులను సభ్యులుగా,ఒక స్పెషల్ ఇన్వైటీని మొత్తం,తొమ్మిది మందితో పుష్కరాల మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు (జిఓఆర్ టి.నం .319) ద్వారా ఉత్తర్వులు జారిచేశారు. ?ఈ కమిటీలోకీలక శాఖల మంత్రుల తో పాటు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ గారిని సభ్యులుగా నియమించడం పట్ల ధర్మపురి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నిర్వహిం చిన మేడారం సమ్మక్క సారల మ్మ జాతర ఏర్పాట్లలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీలక పాత్ర పోషించారు.ఈ నేపథ్యం లోనే రాబోయే గోదావరి పుష్క రాల ఏర్పాట్ల సబ్ కమిటీ లో మంత్రి అడ్లూరికి అవకాశం దక్కింది.తనపై నమ్మకంతో గోదావరి పుష్కరాల సబ్ కమిటీలు సభ్యుడిగా అవకాశం ఇచ్చినందుకు రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రిఅడ్లూరి లక్ష్మణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# కష్టంతో కాదు ఇష్టంతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలి



## -పదో తరగతి విద్యార్థులకు దిశనిర్దేశం చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని),మార్చి 5 :** కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ పేర్కొన్నారు. గురువారం మంథని పట్టణం బాలికల ఉన్నత పాఠశాలలో ధార్మిక యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పెన్నులు, వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కష్టపడి జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని, జీవితంలో ఏదైనా సాధించాలంటే ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. జీవితంలో లక్ష్యం ఏర్పరచుకొని లక్ష్యాన్ని సాధించేలా ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు త్వరలో పరీక్షలు ప్రారంభం కానున్నాయని, గురువులు బోధించినటువంటి విద్యను ఒక క్రమ పద్ధతిలో నేర్చుకొని పరీక్షలో మంచి ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ధార్మిక యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు చేస్తున్నటువంటి సామాజిక కార్యక్రమాలను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకొని ధార్మిక యూత్ అసోసియేషన్ మాదిరి సేవా కార్యక్రమాలు చేపట్టేలా ఎదగాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ధార్మిక యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏల్పుల వేణు, బాలికలు ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం భరత్ రెడ్డి, ధార్మిక యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సాయి విశాల్, ప్రధాన కార్యదర్శి ఆకాష్, జాయింట్ సెక్రెటరీ ప్రకాష్, సభ్యులు రిత్విక్, రవికుమార్, శ్రీనివాస్ రెడ్డి, రాకేష్, గౌస్ ఖాన్, మనోజ్, ఓం ప్రకాష్, పవన్, ఆదిత్య, సాయి కృష్ణ, అరుణ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులు క్రమంగా తనిఖీ చేయాలి

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ పెద్దపల్లి మార్చి 5 :**

ప్రైవేట్ ఆస్పత్రిలో క్రమంగా తనిఖీ చేయాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో క్లినిక్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 2010 ప్రకారం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ యొక్క సమావేశం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చైర్ పర్సన్ గా వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రైవేట్ ఆస్పత్రులను క్రమంగా తనిఖీ చేయాలని అన్నారు. జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్-2010 ను పూర్తిస్థాయిలో ఇంప్లిమెంట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫైర్ ఎక్స్టిన్షర్ ల గ్యాస్ వ్యాలిడిటీ పూర్తి అయినచో మళ్లీ గ్యాస్ ఫిల్లింగ్ చేసుకునేలా ఆదేశించాలని అన్నారు. ఈ సమావేశంలో 11 ఫెసిలిటీస్ మరియు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కు దరఖాస్తు చేసుకోగా వాటిని పరిశీలించి అనుమతించారు.ఈ కార్యక్రమంలో



పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి, ఎ సి పి రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్, ఐఎంఏ సెక్రెటరీ డాక్టర్ ప్రణీత్ పాల్గొన్నారు.